# ఒక రోజు రాణి

గ్రంథ నిలయం 5242 శ్రీకాకుళం

## 1

పద్మరాణిది మంచి వర్ఛస్సుగల ముఖం తలచుట్టూ కాంతి పుంజం తిరుగుతున్నట్టు భ్రమకలుగుతుంది చూచేవారికి. ఆ నడకా. ఆటీవీ. వితరణగుణం చూసి మహారాణిలాగాపుంటుంది అంటారు పనివాళ్లు ఇరుగు పొరుగు అమ్మలక్కలు, లక్షణమైన ముఖం మంచి విగ్రహం కనుముక్కు తీరున్నది, చిత్రసీమలో వుంటే లక్షలార్జిస్తుంది ఆ సీమ లోకి ప్రవేశపెట్టగల నాథుడుండాలి వెన్నంతాకప్పేవల్లని నిగనిగలాడేజుట్టూ. అనుకుంటారు. రాణిబిందెపట్టుకుని మంచినీళ్లకై పబ్లిక్ కొళాయికి వెళ్తే ఆదే పనిగా చూస్తారు రాణిని.

రైతులు దణ్ణాలు పెట్టిపొలం పన్లు చేసిపెడతారు. కాని చాలామంది వినివుండకపోవచ్చు. అపూర్వ సుందరి అయిన కాంచనమాల కొద్ది సంవత్సరాలలోనే నటిగారాణించి ఆర్జనా చేసింది. కానివిధి వక్రించి, చంచలి అయి, డిమాండ్ కోల్పోయి వృద్ధురాలైంది.

అటువంటివారిని వేదాంతులు దైవోపహితులు అంటారు. రాణిని గూడా దైవోపహిత అనచ్చునేమో.

మాంచి ఆరమొగ్గిన బంగినపల్లి మామిడిపండు రంగులో వుంటుందిరాణి నిండుయవ్వనం ముప్ఫై యేళ్లే. అభిరుచులూ గొప్పవే. ఆలోచనలూ పెద్దవే. మంచితిండేతింటుంది మంచి తిండిపుష్టివున్నది. వంటవార్పూ వచ్చినమనిషే శుచీ శుభ్రతా వున్నాయి.

ఆరోజురాణీ నిద్రలేచింది అప్పుడే చెల్లెలు, కొబ్బరి చీపిరితో వరావరా వీధిచిమ్ముతున్నది కళ్లాపికి దగ్గర్లోనే బకెట్ వున్నది రాణీదిగ్గునలేచిపోయి, గడపలోనిలబడిచూసింది, జుట్టు ముడేసుకున్నది.

ఓసేవ్! చెల్లెలా, ఇవాళముగ్గు నేపెడతాలే వంటనే చేస్తాలే, నువ్వు విశ్రాంతి తీసుకో నీపిల్లల సంగతిచూసుకో. ఇవాళ నీగుజ్జనగూడువంట నేఅనదలచుకోలేదు లక్కపిడతతో వంటమానేయ్ యివాళ ధోబీలాగా గుడ్డలు తక్కు యెవరి గుడ్డలు వారే ఉతుక్కోవాలి అనికూచోటం గొప్పా ఇవాళ చారు పెట్టావటేతంతా అలా యింకా అంటూనే దిగివచ్చి, బకెట్లో చెంబుతో నీళ్లుతీసి కల్లాపి మొదలెట్టింది.

చెల్లెలు నీరజ నిలబడి చూసింది.

ఇంట్లోకిపో అని ఆర్డరేసింది రాణి,

ఒత్తుగా కల్లాపిచల్లింది ముగ్గు గిన్నె అందుకుని రంగ వల్లి తీర్చటం అయింది రాణీయింట్లోకొస్తూనే.

నీరూ! బకెట్, చీపురూ, చెంబూ, ముగ్గుగిన్నె యింట్లోకి తెచ్చుకో అని అరిచింది.

నీరజ వీధిలోకి వరుగెత్తింది,

రాణీచక్కగా స్నానంచేసి బట్టలుతికి ఆరేసి, లోపలి కొచ్చి పొడిచీరకట్టింది పాలుకాచిచల్లార్చిపిల్లలకి పోసింది. స్ట్రాంగ్ కాఫీచేసింది, తాగమని గ్లాసెడుకాఫీ చెల్లెలుకిచ్చింది తాను రెండుగ్లాసుల చిక్కని కాఫీతాగింది గ్లాసుదొడ్లోకి విసిరేసింది.

అవన్నీ తీసేయ్. దోడ్లోపడేది తోమి తీసుకురా నీరూ? ఈకుంపటి అవతలుంచి పొయ్యిలో నిప్పేయ్ ఇవాళ సర్వికట్టెలే వాడుతా యెవరడ్డమొస్తారోచూస్తా అంటూనే దొడ్లోకి పోయింది, దొడ్డి తలుపుతీసిచూస్తే, గొడ్డలిబుజాన పెట్టుకుని వెళ్తూ, దుక్కలాటిమనిషి, చినిగినధోతీ విరిచి కట్టినవాడూ కంటబడ్డాడు.

కట్టెలూ! అని కేకవేసింది రాణీ

కట్టెలు కొట్టేవాడు వెనక్కు తిరిగిచూశాడు.

రమ్మని చెయ్యిఊపిందిరాణీ వాడు వచ్చినిలబడ్డాడు.

సర్విదుంగకొట్టాలి దోడ్లోకిరా నేను అడివికర్రతోవంట చేయలేను పొగకంట్లోకిపోయి మంట నీకూ చేస్తుందనుకో. ఇవాళ దాన్ని చేయద్దన్నా.

కట్టెలవాడు దొడ్లోకొచ్చాడు దుంగ చూపింది.

వాడు కట్టెలుగా చీల్చసాగాడు. అచవ్వుడుకి యింటామె పున్నమ్మ దొడ్లోకొచ్చింది లబోమన్నది,

రాణమ్మా! ఇదేమన్నా బాగుందా? ఆసర్విదుంగ మాది ఇల్లువూడదీయించినప్పటిది దాచుకున్నాను.

డబ్బేగా నీక్కావాల్సింది? ఇంద లోపలికిపో పున్నమ్మా నీమనమడు బంగారుగాజులెత్తుకు పోయిడాన్సింగ్ గళ్కితాడిగితే మొత్తుకోలేదేం నువ్వూ? అనాడు నోరు పడిపోయిందా. వాలిని చూడగానే సుగ్రీవుడు భయపడి తోకముడిచినట్టు వెళ్ళిపోతావు, కొంగువిప్పి వదినోటు తీసి విసిరేసింది. పున్నమ్మ మీద.

అందంగా చిన్నవిగా కట్టెలు చీల్చిపొగుపెట్టి రాణీ యెదుటపుంచాడు కట్టెలవాడు కూలీయిచ్చించి రాణి.

కూంత కాఫీనీలు నాగొంతులోవోయవూ దొరసానీ: తిండి గింజలులేవు ఇంటి కాడబుడ్డోళ్లు సల్దితినేసినారు. నాకేమీ మిగ ల్లేదు. అనిదణ్ణం పెట్టాడు.

రాణీలోపలికి పోయింది, "అందరూ తినగా మిగిలిన యిడ్లీలునాలుగు శనగపచ్చడీ ఆకులోవుంచి తెచ్చింది, పింగాణీకప్పులో కాఫీనిండాపోసి తెచ్చికిందవుంచింది.

కూలీ సంతోషంతో తలగుడ్డవిప్పి చేతులుకడుక్కొచ్చాడు ఆరగించి. కాఫీతాగి, యిదియాడబెట్టాలా: అన్నాడు.

గోడవతలపారేయ్! ఆ కు లా గే అదీపారేయాలి అని రాణి లోపలికెళ్ళింది.

పొయ్యీకుంపటీ మీదవంటమొదలెట్టింది.

నీరూ! కుంపటి విసురు బియ్యంకడిగావా: కూరనే తరుక్కుంటాలే ఉల్లిపాయలుతరుగు పోపుడబ్బాలు నేతిగిన్నె యెదురుగావుంచు అలా ఆజ్ఞలు జారీ చేస్తూనేవున్నది. అన్నం వార్చి, మంటతగ్గించి, బరువైన మూతవుంచింది,

అరిటికాయకూరా, పప్పుచారూ, దోసకాయ పప్పు, అల్లం పచ్చడీ, అప్పడం వడియం తయారైనై.

నీరూ! అవన్నీ అడ్డంతీసేయ్. కట్టెలు దొడ్లోబడేసి నీళ్లు చల్లు కుంపటితీసికెళ్ళి దొడ్లోబోర్లించి మూకుడుతోమూసేయ్.

నీళ్ళుచల్లకు తడిసి రాత్రికిమండవు ఈకూరచెక్కులూ, కత్తిపీటా తీసేయ్ వక్కలూ గ్లాసులూ పెట్టు అలా అరుస్తూనే వున్నది రాణి.

బడివదిలారు పిల్లలు వచ్చారు. అన్నాలు పెట్టింది. విస్తట్లో అన్నీ పెట్టి, దాన్ని వళ్లెంలోవుంచి, గదిలో నేలమీద పడుకుని ఉన్న తల్లి ముందు వుంచింది.

తిను జర్వం జారిందిలే నీ ఆవసోపాలు నువ్వూ. అంతా నటనే. నాచేతవంట చేయించాలని వుహుహూ అనివఋకుతూ వడకేసి యెత్తుపారిందా. లేదా అని చూశావు మంచినీళ్ల గ్లాసుంచింది.

భోజనాలైనై. పెద్ద పెద్దముద్దలు నోటినిండా పెట్టుకుని తిన్నది పొట్టనిండేదాకా తిన్నది.

టి.వి. చూసింది ఆర్పకుండానే వెళ్ళిగదిలో కూచుని ఫ్లూట్‌తీసి త్యాగరాజకీర్తనలు వినిపించింది.

నిద్రవస్తున్నదేవ్ సుజీ ఫ్లూట్ అల్మరలోదాచు. అని కిందబడేసిచావమిద వాలింది,

చెల్లికూతురు సుజాత ఆరోయేడు, వచ్చిఫ్లూట్ దాచింది,

నీరూ! కాళ్లు పీక్కుపోతునై, గొంతుకూచుని వంట చేశానా మీ అందరికోసం, కుర్చీపీటన్నా తెచ్చివేశావుగాదు కాళ్లువట్టలేవ్, కరెంట్ పోయినట్టువ్నదే నాతల ఆరలేదు జబుబు చేసింది విసనకర్ర తెచ్చివిసురు ఈగదిలో వేడిగావున్నది దొడ్లోగుడ్డలు తెచ్చావా? దొడ్డినిండా అరేశా మోపెడుగుడ్డలుతి కాను రెక్కలు ముక్కలైనై, చేతులువట్టు వెన్నుమీదరాయి

పేలు నద్దాయేమో చూడు తలదురద పిన్ని కూతురు సూర్యం వచ్చివేళ్లి దిగా నిన్నా అదేగుర్తు దాని తలనిండాపేలు అది తలంటి పోసుకోదు అలా అరుస్తూ నిద్రతీసిందు.

మెళుకువరాగానే మొదలు అంజీ! అట్లావెళ్ళి చల్లనిసోడా తీసుకురా డెక్కుపట్టింది సున్నంఘాటుకి అన్నం అరగలేదు బిరుసైందేమో అరిశాక్లుమంటలు బస్ప్రటా ఆవకాయా అన్నం తింటూ వెన్నవేసుకోటం మరిచాను

అంజియేమో అక్కకొడుకు యెనిమిదోయేడు,

మరివాకో పిన్నీ చల్లనిసోడా! అవడిగాడు

నీకెందుకురా రెడీమేడ్‌దుస్తులు కొనిపెడతాలే స్కూల్ యూనిఫామ్ వచ్చాయిట నాలుక పీక్కుపోతున్నది సోడా సోడా!

సాయంత్రం నాలుగైంది రాణీలేచింది స్టౌ ముట్టించావా నీరూ! టిఫిన్‌చేస్తా మైదాతో హల్వాచేసింది జీడిపప్పులూ, కిస్మిస్ యేలకిపొడి కలిపింది మైసూర్‌పాక్‌చేసి డైమండ్ ఆకారంలో కోసింది బజ్జీలూ, పకోడీలుచేసింది కాఫీ అందరికీ పెట్టి, తాసూ తిన్నది పాలు పిల్లలకందించి తాను కాఫీతాగి తల్లికి కాఫీ ఇచ్చింది.

నీరూ స్టౌ ఆర్పేయ్ కుంపటి దొడ్లోపడేయ్ ఆరయిందే ఇంకనాకు ఆకలిలేదు రాత్రికేమక్కర్లా పొట్టభర్తీగా అయింద లేచిబోయి వీధిలో అరుగుమీదకూచున్నది రాణి

నేత చీరలమ్మేవాడు కంటబడ్డాడు వాడిని పిలిచింది, తనకూ తల్లికీ, చెల్లికీ. చీరలుతీసుకున్నది.

పళ్లబండీసెట్టుతూవ్యాపారివచ్చి నవ్వుతూ రాణి ముందు అపి, బోణీవేయండి అన్నాడు,

పచ్చికిస్మిస్, నల్లద్రాక్ష, దానిమ్మపండు లిచ్చినది ఒకటి అరటి పళ్లుడజన్, జామనాలుగు, అనాస ఒకటి తీసు కున్నది వాడు వెళ్లాడు.

నీరూ సినిమాకింకా వేళ వున్నదేవ్! గోపీ! పక్కింటి కెళ్లి అద్దెకారుకి ఫోన్ చేసిరా. అంతా మంచిగుడ్డలేసుకోండి పోదాం తొందరపెట్టింది, సినిమాహాలులో తినేందుకు, వేరు శనగా, పకోడీలు పొట్లం గట్టి సంచీలో పెట్టింది.

నీరూ! యేంచేస్తున్నావ్? వంటకూర్లా, పొద్దునే చాలా వండాను జడేస్తారా పూలచెండు తడిగుడ్డలోవుంచాను తీసుకురా పెద్దా పాలసీసా, తువ్వాల్లో సంచీలోవుంచా. బాగుండకపోతే సగంలోనే వచ్చేద్దాం కోలాతాగుదాం యెప్పుడు వనేనా? గిన్నెలుతోమేశావా? నీకు నిద్రా విశ్రాంతీ అక్కర్లేదేమో యంత్రంలాగా పనిచెస్తావు నేచేయులేనబ్బా నీవల్లేచాలా తక్కువ తిని చాలాయెక్కువవని చేయులేను కారొచ్చేసిందేవ్! పిల్లల్ని పట్టుకెళ్లింది

థియేటర్లో పక్కపక్కనేకూన్నారు, కన్నార్పకుండా చూస్తున్నది రాణి తప్పులన్నీ వ్యాఖ్యనిస్తు నవ్వుతున్నది, పక్కవాళ్లూ వెనకవాళ్లూ రెండుమూడుసార్లు మందలించారు.

ఇంటికి వెళ్ళి గేలిచేసుకోవాలి ఇక్కడేనా?

ఇంటి కెళ్లాక నాకుగుర్తురాదు అంటూ వేరుశనగపప్పులు తినసాగింది చెల్లికి యిచ్చింది

మరికాస్పేటికి యీపక్కవారూ ఆపక్కవారూ గూడా శృతికలిపారు పెనకవాళ్లూ ఆచితార్గిన్ని యేకటం మొదలెట్టారు హాలంతా నవ్వులతోనిండి పోయింది ఈఅల్లరికి మూలకారణం యెవరికీ తెలియలేదు.

గేట్‌కీపర్లు వచ్చి అందర్నీ అదుపులోకి తెస్తుండగా విశ్రాంతి అని తెరమీదకనిపించింది, అంతా నవ్వుతూ బైటి కొచ్చారు.

పద్మరాణి అందర్నీ పలకరిస్తునవ్వుతూ జొన్న పేలాల పొట్లం కొని అందరికీ తలాఒకటీ యిచ్చింది.

## 2

సూర్యోదయం కాకముందే లేచి నీరజ. వీధి చిమ్మికళ్లాపు చల్లుతున్నది ఇంట్లోనించి పెద్దకేకలూ అరుపులూ వినవచ్చాయి చేతిలోవి వదిలేసి లోపలికి పరుగెత్తింది నీరజ

నీరూ చచ్చిపోతున్నా అరటికాయకూర వేడిచేసింది అన్నం మరీ పేకులైంది అరగలేదు భేదులూ వాంతులూ అవుతున్నాయి డాక్టర్ని పిలుచుకురా కడుపులో మీటలుపుట్టాయి నువ్వే నాచేత వంటాఫలహారాలూ చేయించావు నేను వంట మనిషినా! నేను రాణిని బియ్యంలోనో, కూరల్లోనో, పురుగుల మందో, యెలిక మందో కలిపి యెరగనట్టు, నేనేవంటచేనట్టు ప్రాణం మీదికి తెచ్చుకున్నట్టూ అందరికీచూపావు నిలువు గుడ్లూ నవ్వావో నాయెదుటి నించి డాక్టర్ని పిలుచుకొస్తావా లేదా అని లేచికూచున్నది

తల్లి లేచివచ్చి అందర్నీ దూషిస్తు గొణగసాగింది.

దానిమాటలు నమ్మట మేమిటి? అదివంటచేస్తానంటే చెయ్యనివ్వట మేమిటి? దెయ్యపుతిండి పొద్దుటినించీ రాత్రివరకూ ఆసకుండా అన్నీ తిన్నది అరుగుతుందీ చీపిరేదీ తీసుకురా వీపు మీదబాదితే దయ్యందిగిపోతుంది దాన్ని సినిమాకి తీసికెళ్ళద్దంటే నువ్వేతీసికెళ్లావు నీదే తప్పు పరుగెత్తే సినిమాచూస్తే దానిమెదడుపాడౌతుంది అని నీరజ మీదికెళ్ళిపురిమింది తల్లి.

వినోదించటానికి పక్కింటి పనిమనిషి వచ్చింది, నవ్వుతూ పోయి దగ్గర్లోనే వున్న డాక్టర్ని పిలుచుకొచ్చింది పిల్లలూ నిద్రలేచారు,

సోడా తెమ్మన్నానని అంజికి కోపమొచ్చి, దాంట్లో యింతఫినాయిల్ కలిపి యేమీ యెరగనట్టు మూతబిగించి తెచ్చాడు. తెలియకతాగేశాను అన్నాది రాణి పిల్లల్ని చూసింది.

వాసనరాదా రాణమ్మా? యెలాతాగావు? అనడిగింది పనిమనిషి.

స్నానంచేశాగదూ, ముక్కుబిగేసి వాసన తెలియలేదు. నిన్న గోపీనారింజ అని నిమ్మపండు ఒలిచిస్తే తెలియకతిన్నాను గొంతునెప్పి. అని దగ్గింది.

డాక్టర్ వర్మ మెడిసిన్ ఛెస్ట్తీసి, (అయన సైకియా (టిస్ట్) ఇంజెక్షన్ పగలగొట్టి సిరెంజ్లో కెక్కిస్తున్నాడు.

పద్మరాణి మంచందిగింది. ఇదుగో మాఅమ్మకియ్యండి యింజెక్షాన్ మతిచలించిన మనిషిలాగా నటిస్తూ నాబ్రుర గారి

గించాలని చూస్తున్నది నా డబ్బుం తాక్షవరమైంది. ఇంక జుట్టీగా మిగిలిందీ ఆదీ చూడలేదా? అని తల్లి జబ్బపట్టుకుని డాక్టరుకి చూపింది.

డాక్టరు తెల్లబోయాడు ఇంజెక్షన్ యెవరికివ్వాలో వారే చెప్పాలి నీరజ తనని డాక్టరు ముందుకి లాగుతుందేమో రాణీ అని డాక్టరు వెనక దాక్కున్నది.

పిల్లలంతా నవ్వుతూ రాణీనివాటేసుకుని, పద్మరాణీరాని డాక్టరు వేపు తీసికెళ్లారు తల్లిని ఇవతనికి లాగి తెచ్చారు.

సూర్యోదయమై, సూర్యకిరణాలు యింట్లోకివచ్చాయి.